# కొలొవరో

## "మిల్క్ మౌంటెన్ ఫ్లాటో"

ఈ మా మంత్రి సీతారామరావు పెళ్లి... తప్పకుండా రావాలని... రాకపోతే! ఇన్నాళ్లా మాకున్న స్నేహానికి 'కటాఫ్' అన్నాడు మంత్రి...

'బ్యాలన్స్ షీట్' సంతకం అవుతే గాని కదల్లేక... మెదల్లేక కొట్టుకులాడుతున్నాం. బుర్రల్లో అంకెలు ఆక్రమిం చేసి, శారీరకంగా అలసి... మానసికంగా సొలసి విశ్రాంతిని దూరం చేస్తున్న సమయంలో మా మంత్రి పెళ్లి పెద్ద రిలీఫ్...!

నేను, కరుణాకరం, రమేష్, ధాక్టర్ రావుగారు ఎన్ని పనులున్నా నాటికి ఎగనామం పెట్టేసి... ఎలాగైనా పెళ్లి కెళ్లి వధూవరులను ఆశీర్వదించి... పెట్టే విందును భారీగా లాగించేయాలని నిశ్చయించుకున్నాం...

మధ్యాహ్నం మూడుగంటలకు 'బ్యాలన్స్ షీట్' సంతకం పెట్టాడు ఢిల్లీ నుంచి వచ్చిన ఛార్టెడ్ అకౌంటెంట్....! ఆ దెబ్బతో ఆడిట్ 'టెన్షన్' పీగిపోయింది... కరీంనగర్‌లో పెళ్లి... మేమున్న కాలనీకి ఎనభై కిలోమీటర్ల దూరం... బస్సులో వెళ్దాం అనుకున్నాం... కాని...! బస్సెందుకు లేద్దూ! నా కారులో వెళ్దామన్నాడు డాక్టరు గారు... డాక్టరు గారి కారంటే మాకు ఎందుకనో చాలా భయం... భయపడ్డానికి కారణాలు... కథలు చాలా ఉన్నాయి. కారు మాత్రం మాంచి కండిషన్‌లోఉన్నా!... చక్రం తిప్పేయడం ఉంది చూశారూ...! అదే 'డ్రైవింగ్' మాత్రం మాకు కంగారు కలిగిస్తుంది. ఓసారి డాక్టర్ గారితో గోదావరిఖని సినిమాకెళ్లి తిరిగివస్తూ... మధ్యలో కారాగిపోతే డాక్టర్‌గారే 'మెకానిక్' అయిపోయి... ఏ పార్టుకాపార్టు విడదీసి పెద్ద కుప్పలా పోసి... ఇక లాభం లేదనుకుని ఆ కుప్పని ఓ సంచిలో పోసి... కారు డిక్కీలో తోసి... ఆ కారును మాతో ఇంటివరకూ పన్నెండు కిలోమీటర్లు కారు తోయించారు... మళ్ళీ తెల్సిందేమిటంటే కారుది తప్పేమీ లేదని.. కారులో అసలు పెట్రోలు నిండుకుందని తెల్సింది... ఈ సంఘటన డాక్టర్ గారి 'డ్రైవింగ్' గురించి కాకపోయినా డాక్టర్‌గారి "బేసిక్ మెకానిజం" గురించి మాత్రం మచ్చుతునక కాకపోదు.

"నా.. డ్రైవింగ్ గురించి భయపడుతున్నారేమిటి?" అన్నారు డాక్టర్ రావుగారు...

"అబ్బే! లేదండీ!! మీ డ్రైవింగ్ కేమిటండీ! ఝుయ్యి ఝుయ్యిన చక్రం తిప్పేయటమేగా! అయినా మా ప్రాణాలకేం ఢోకా లేదు... ప్రాణాలు పొయ్యాయి అనుకోండి మా పక్కన మీరు ఎలాగూ ఉంటారు... మాతోపాటు మీరు కూడాను..."

"ఇక ఆపరా కరో... నా... కరో! (కరుణాకర్ని అలా సంభోదించడం మాకు అలవాటు) శుభమా అంటూ పెళ్లికెళ్తుంటే ఇలాంటి అపభ్రంశపు చావుకూతలు కూయకు..." అంటూ అడ్డుపుల్ల విసిరాడు రమేష్.

"నువ్వు చెప్పరా రాజా! డాక్టర్‌గారి కార్లో ఎల్దామా... లేక రెండెద్దుల బండ్లో ఎల్దామా!..." అన్నాడు కరుణాకర్...

"మీరు ఎలాచెప్తే... అలా!!" అన్నాన్నేను... ఏం చెప్తే ఏం ముంచుకువస్తుందోనని.

"నా డ్రైవింగ్ గురించి... నా కారు గురించి ఎవరూ వేళాకోళం చెయ్యనక్కర్లే!... మన మందరం నా కార్లోనే బయల్దేరుతున్నాం... డ్రైవింగ్ కూడా నాదే! అందరం ఓ అరగంటలో బయల్దేరుతున్నాం! ..." అంటూ డాక్టర్ రావు గారు సభ చాలించబోతూంటే?..." కరుణాకర్ ఏదో మెల్లిగా గొణిగాడు.

"ఎందుకా నసుగుడు?"... అన్నాడు డాక్టర్ చిరాగ్గా...!

"'నసుగుడు బేరమండీ!" అంటూ చేతివేళ్ళు పిసుక్కున్నాడు కరుణాకర్!...

"ఓకే! ఆ బేరమేమిటో చెప్పు..."

"అబ్బే! ఏం లేదండీ!! కరీంనగర్‌కు సురక్షితంగా అంటే బ్రతికిబట్టకట్టుకుని... ముహూర్తం సమయానికి చేరితే మా అందరికీ ఓ చిన్న పార్టీ ఏర్పాటు చేయాలండీ! ఏవో రెండు బీర్లూనూ... ఓ ప్లేటు చికెన్ 69 ప్లస్..."

"అలాగే దానికేముంది?... ప్రస్తుతం కారులో పెట్రోలు మాత్రం నీవు కొట్టించాలి... ఓకె! మిమ్మల్నందర్నీ మీ ఇళ్ళ దగ్గరకొచ్చి 'పికప్' చేసుకుంటాను... రెడీగా ఉండండి. సీయూ!..." అంటూ గంభీరంగా అడుగులు వేసుకుంటూ కారు చేరుకున్నాడు డాక్టర్‌గారు...

ఒక్కసారిగా కారు స్టార్టయి ఆగిపోయింది... ఎన్నివిధాల ప్రయత్నిం చినా కారు స్టార్టు కాలేదు... మమ్మల్ని తలా ఓ చేయి వేయమన్నారు డాక్టర్‌గారు... రెండు చేతులు వేసి ఓ కిలోమీటరు తోస్తేగాని కారు స్టార్టు కాలేదు... "పదినిముషాల్లో రెడీ అవండి..." అంటూ ధాక్టర్‌గారు గేరు మారుస్తుంటే "కార్లోనే వెళ్తున్నామండీ!..." అన్నాడు కరుణాకర్!... "తప్పదుగాక తప్పదు" అంటూ సీరియస్‌గా ఓ చూపు విసిరి... ఝుయ్యిని చక్రాన్ని తిప్పేశాదు డాక్టర్‌గారు... కారు ఆఘమేఘాలమీద నత్తలా నడుస్తూ దొర్లిపోయింది రోడ్డుమీద...

"మనం వెళ్లేది పెళ్లికా! లేక శోభనానికా!" అన్నాడు రమేష్.

ఆ రెండింటికీ కాకపోయినా బారసాలకుమాత్రం కాదని అన్నాను. నెత్తిన చేతులెట్టుకు కూర్చున్నాడు కరుణాకరం...

సాయంకాలం ఐదు గంటలు... ఎండపొడ ఎక్కువగా ఉంది... కారు బయల్దేరింది...

రోడ్డంతా గోతులు... గతుకులు.. ఎగిరెగిరి పడుతోంది కారు.

మేము ఎవ్వరమూ మాట్లాడకపోయినా నిశ్శబ్దం మాత్రం రాజ్యం చేయడం లేదు... కారు శబ్దంలో మా మాటలేం ఒకరికొకరికి వినిపించవు...

కరుణాకరం రథచక్రం వైపే చూస్తున్నాడు... చోదకుడు మాత్రం మరీ సీరియస్‌గా 'డ్రైవ్' చేస్తున్నాడు. రమేష్ కారు కిటికీలోంచి బయటకు చూస్తూ ప్రకృతి ఆస్వాదనలో మునిగిపోయివున్నాడు... వీళ్ళందర్ని గమనిస్తూ నేనూను...

ఉన్నట్టుండి రమేష్ తలతిప్పాదు... ఎందుకు తిప్పాడా? అని చూశా...! ఎవడో తీరిగ్గా రోడ్డు ప్రక్కమ్మటే గురుశంకను తీర్చుకుంటున్నాడు...

"నేనూ ఓ పాటపాడనా?" అన్నాడు అకస్మాత్తుగా రమేష్... జులపాలను ఓ సారి సవరించుకుంటూ...?

"పాడుబాబూ! నీవు పాడితే... మేం విని 'భేష్' అంటే మా అందరికి మూడో బీర్ పోయించాలి...' అన్నాడు కరుణాకరం...

కారుకు పోసిన పెట్రోలు ఖర్చు ఏదోలాగున కొంతవరకైనా పూడ్చుకోవాలి మరి.

"ఏ పాట పాడాలో గుర్తుకు రావడం లేదు..." అన్నాడు రమేష్... బీరు ఖర్చు మాట ఎత్తాక కోకిల గళం మూగపోయింది...

**అమ్మో! అమ్మో!! అమ్మొమ్మొ!!! ఎంతో బాధగా గుండెల్ని బాదుకుంటు న్నాడు కరుణాకరం... కారాగిపోతే...! పెళ్ళి ముహూర్తానికి వెళ్ళకపోతే . . .**

"పోనీ... సారే జహాసే అచ్ఛా!... పాడేయకూడదూ!..." అని అన్నాన్నేను... వాడు పాట విని మేం తప్పకుండా 'భేష్' అని అంటాం.. మా మెచ్చుకోలుకు వాడు పార్టీ ఇవ్వాలిమరి...

అదీకూడా పూర్తిగారాదే!..."

"పోనీ జనగణమణ..." అన్నాడు కరుణాకర్...

"ఇప్పుడే జాతీయగీతం పాడటం సభ్యత కాదు... సంస్కృతి కాదు... సాం(ప్రదాయంకాదు... సంస్కారం కాదు..." అంటూ ఆవేశ తరంగాల్లోరమేష్ ఊగిపోతూంటే...

"ఎందుగ్గాన్ని ఈ కంఠశోష... బీరు ఇప్పించలేనని చెప్పలేవూ..." అన్నాడు డాక్టర్‌గారు...

"పోనీ పాడేయకూడద(టా!... "యిజ్జత్ కా సవాల్!!" అన్నాడు మళ్లీ కరుణాకరం.

'ఇజ్జత్' అంటూనే మరెంత ఆవేశపడిపోయాడు రమేష్...

"ఆ!..." అంటూ కంఠం సరిచేసుకోబోయి.

"ట్వింకిల్... ట్వింకిల్" పాడవా అన్నాడు రమేష్... రెండోసారి జులపాలను దువ్వుకుంటూ...

"పాడేయ్! పాడేయ్!!" అన్నాడు డాక్టర్‌గారు.

"ట్వేం..." అంటూ రమేష్ మొదలెట్టేలోగా ఒక్కసారిగా కారు ఆగిపోయింది...

"అమ్మో! అమ్మో!! అమ్మోమ్మో!!! ఎంతో బాధగా గుండెల్ని బాదుకుంటు న్నాడు కరుణాకరం... కారాగిపోతే!... బతికి బట్టకట్టుకుని పెళ్లి ముహూర్తానికి వెళ్లకపోతే డాక్టర్‌గారిచ్చే పార్టీ 'మిస్' అవుతూందేమో నని మరిమరీ కుళ్లిపోతున్నాడు.

"ముందు చూడరా వెధవా!" అన్నాన్నేను...

కారు కెదురుగా ఇద్దరు భారీ మనుష్యులు నిలబడి ఉన్నారు.

కారు (పక్కకు వచ్చారు.

ఏమయిందంటూ? కారులో కూచునే అడిగారు డాక్టర్‌గారు...


"అయ్యా! మా వాడికి ఒంట్లో బాగోలేక ఆ సింతసెట్టుకాడ పడిండాడు. మీ కార్లో కరీంనగర్ తీసుకెళ్లి దవాఖానాలో సేర్పించండి" అంటూ తలవొంచి డాక్టర్‌గారితో చెప్పాడు ఓ పెద్ద మనిషి... మాటలు ముద్దగా వస్తున్నాయి... గుప్పున వాసనకొట్టింది. డాక్టర్ గారితో పాటు మేము కూడా కారు దిగాము. రోడ్డు (పక్కన ఓ అంబాసిడార్ కారు.. ఇరవై గజాల దూరంలో ఆ చింత చెట్టు కింద... ఓ మనిషి మూడెంకె వేసి నేలమీద పడి ఉన్నాడు. మూలుగుతూ రొప్పుతున్నాడు. అందరం వెళ్లి చూశాం.

"అసలేమయింది?" (ప్రొఫెషనల్‌గా అడిగాడు డాక్టర్‌గారు.

"నువ్వు సెప్పరా రాజన్నా!"


"ఆ పడివున్నాడే మా బామ్మర్ది ఎంకటేసు... సారూ! పాసు కోసమని కారాపి ఆ సెట్టు కిందకు పోయిండు సారూ!!

అంతే సారూ! ఆ నా కొడుకు



ప్రకృతి సిద్ధమైన.
మూలికలతో
కేశములు నున్నగా
నల్లగా ప్రకాశవంతంగా
ఉండుటకు
తయారుచేయబడినది.
జుల్ఫెఅంబర్ హెయిర్ ఆయిల్

ప్రత్యేకమైన యూనాని మూలికలతో తయారు చేయబడిన ఈ నూనె మీ కేశములు రాలిపోకుండ కాపాడుతూ అవి పెంపొందేందుకు. కురులు తళ తళ లాడుతూ అందంగా ఉండేందుకు తోడ్పడును. జుల్ఫె అంబర్ కేవలం తల నూనె మాత్రమే కాదు.తలనొప్పి రాకుండా నివారించును. నేత్ర దృష్టికి పుష్టినిస్తూ కాపాడును. నున్నగా ప్రకాశవంతంగా, దళసరిగా మీ కేశములు పెరగడానికి నేడే జుల్ఫె అంబర్ వాడండి. మీ కేశముల శ్రద్ధకు టానిక్ వంటిది.




ప్రముఖ మందుల షాపులలోను మరియు జనరల్ షాపులలోను, దొరుకును.

తయారు చేయువారు.
అహ్మద్ అండ్ కంపెనీ
యునాని ఫార్మసీ
గుల్జార్ హౌస్ హైదరాబాద్ - 2.

లెగలే... అంటూ రాజన్న చేతులూపుతూ చెప్పాడు. ఆ ఇద్దరు ఖరీదైన పెద్దమనుష్యులు మాటలతో బాటు వాసనమాత్రం రైలింజన్ పొగలా గుప్పుమంటోంది...

"మీ కారుందిగా!..." అన్నాడు కరుణాకరం.

"ఏం లాభం సారూ! డ్రైవింగ్ వచ్చేది ఆ నాకొడుక్కొక్కడికే!

"ఏరు డాక్టర్ సాబ్‌గారు... మీ వాణ్ణి ఓసారి చూడమంటారా?..." అన్నాడు రమేష్ డాక్టర్‌గార్ని పరిచయం చేశాడు.

"డాక్టర్‌గారే!" అంటూ అతడు ఆశ్చర్యపోతూ సూడండి డాక్టర్ సాబ్‌గారూ! పైసలెంతైనా యిస్తాం సారూ మా వాణ్ణి బతికించండి సారూ!..." అంటూ డాక్టర్ చేతులట్టుకున్నాడు రాజన్న.

డాక్టర్ మౌనంగా ఆ యువకుడి దగ్గర కెళ్లాడు. మరి రెండు నిముషాల్లో తిరిగొచ్చారు.

"సూడండి... చిన్న ఆపరేషన్ చేయాలి... మరి... మరి" గొణుగుతూ మాట్లాడాడు డాక్టర్‌గారు.

"సూడు! డాక్టర్ సాబ్‌గారూ! పైసల గురించి ఆలోచించకండి... ఎంతైనా యిస్తాం..." అంటూ ఓ రెండొందలు తీసి డాక్టర్ జేబులో పెట్టాడు రాజన్న. డాక్టర్‌గారు రాజన్న భుజం మీద తట్టి... వెంకటేసుని చేరుకున్నాడు. మేము కూడా డాక్టర్ గారెంట వెళ్ళబోతే వద్దన్నారు...

డాక్టర్‌గారు వెంకటేసుకు అడ్డంగా కూచుని... ఏదోదో చూస్తూ... ఏవోవో చేస్తున్నాడు...

ఐదు నిమిషాలు గడిచాయి...

డాక్టర్‌గారు లేచి నిలబడ్డారు... ఆపరేషన్ అయిపోయినట్టు చేతులూపేశారు.

ఆ యువకుడు వెంకటేసు... పబ్లిసాయిబ్ పేరులాగా ముందుకు వెనక్కూ వూగుతూ లేచి నిలుచున్నాడు.

రాజన్న... డాక్టర్‌గారు వద్దన్నా ఇంకో రెండొందలు తీసి వారి చేతిలో పెట్టేశారు...

డాక్టర్‌గారు ఐదు నిమిషాల్లో నాలుగొందలు సంపాదించారు... కారు మళ్ళీ గెంతులేస్తూ ముందుకు పరుగెత్తింది. మాకు తెలియందల్లా ఆ వెంకటేసుకు ఏం జబ్బు?..

ఆపరేషన్ అని అన్నారు... చింతచెట్టు కింద... ఏ కత్తులు... కటార్లు ఏమీ లేకుండా రక్తపు చుక్క కింద పడకుండా ఆపరేషన్ ఎలా చేశారు?...

"వెంకటేసుకు ఏం జబ్బండీ..." అడిగాను.

"బాతావరో..."

"అంటే...!"

బాగా తాగితే వచ్చే రోగం...

"మరి ఆపరేషన్...?" అన్నాడు రమేష్.

"ఆపరేషనా... బొందా? వెంకటేసు బాగా తాగున్నాడేమో మరి... పాసుకు వెళ్లినప్పుడు ప్యాంటు బొత్తంలో షర్టు గుండీ పెట్టేశాడు.. లేవలేక కిందపడ్డాడు... ఇంతలో నిషా ఎక్కువై మరీ లేవలేకపోయాడు...

మేము ఆశ్చర్యపోయాము...

కరుణాకర్ నువ్వు తాగేవున్నావుగా... ఎందుకో తెలుసా? డాక్టర్ గారిచ్చే పార్టీలో బీరు బదులుగా ఓ టర్‌స్కాట్ ఆర్డరిచ్చేసి మజా చేయాలని..."

మరి డాక్టర్‌గారి మనసులో ఏముందో?...

(ఏదో జోక్ ఆధారంగా రాసిన కథ... మెడికల్ ప్రొఫెషన్‌ని కించపరచాలని కాదు. అయినా డాక్టర్ రావుగారు క్షమిస్తారనే ఆశతో...)

అంకితం: మిత్రుడు పరుగోపరుగో మల్లిక్ కి ...

*

గురి

mallik

